సంపుటి : 2 అక్టోబర్ -2010 సంచిక : 2 Price-Rs. 20/-

# అద్భుతఘడియ

మాసపత్రిక

ADHBHUTHAGHADIYA

## డా.శాంతవర్ధన్ గారి ప్రార్ధనల వలన యేసయ్య చేసిన అద్భుతాలను గూర్చి ప్రజలిచ్చిన అనేక బహిరంగ సాక్షాలలో కొన్ని.

కోల్పోయిన కనుదృష్టి తిరిగి వచ్చింది



శ్రీమతి.సరిత.విజయవాడ

కుమారుడు కేసునుండి విడుదల



పాస్టర్ దాస్. పాలకం పాడు

విపరీతమైన గుండెనొప్పి నుండితక్షణ స్వస్థత



శ్రీయుతి ప్రమిల (వైజాగ్)

కేన్సర్ నుండి విడుదల



శ్రీమతి.శాంతిసుధ. సిరిపురం

ఉద్యోగ దీవెన



శ్రీమతి.దుర్గా. మంచిలీపట్నం

కుమారునికి పుత్రోదయం



శ్రీ సత్యనారాయణ. విజయవాడ

పరిక్షలలో విజయం



కుమార్. గుంటూర్

భర్తకు అద్భుత స్వస్థత



శ్రీమతి. సమాధానం చౌదరి. రేవేంద్ర పాడు

కుమార్తె అపవిత్రాత్మల నుండి విడుదల



శ్రీ బ్రహ్మనాయుడు. గుంటూర్

ముస్లిం మిత్రురాలి జీవితంలో అద్భుతం



శ్రీమతి. శారదా. గుంటూర్

ప్రార్ధన నూనె వేస్తే బావిలో నీళ్లు పడ్డాయి



భార్యభర్తల మధ్య సమాధానం



తదితరులు

ఆంధ్రప్రదేష్ భారీపరిశ్రమల శాఖమంత్రి శ్రీకన్నా లక్ష్మినారాయణ గారి జన్మదిన సంధర్భంగా వారితో అద్భుత ఘడియ పత్రిక ఎడిటర్ షాలి





## నూతన వధూవరులకు ఆశీస్సుమాంజలులు






## ప్రభువునందు నిద్రించిన వారికి అశ్రునివాళులు-బంధుమిత్రులకు ఆదరణ పలుకులు-సందేశాలు

(బాప్టిస్ట్ సంఘాల అధినేత కీ॥శే॥పులుకూరు అబ్రహంగారు(హైదరాబాద్))






కీ॥శే॥శ్రీమతి. పంకజం హర్షవర్ధన్ గారు(గుంటూర్)

కీ॥శే॥శ్రీమతి.G.సరోజిని గారు







కీ॥శే॥ శ్రీమతి గంట. సరోజిని ప్రకాశరావ్ గారు




# A.L.S.సర్టిఫికెట్ల బహుకరణ









## బాప్తిస్మాలు








## గుంటూరులో రెండవ శనివారం ఆల్‌నైట్ ప్రేయర్ సంపూర్ణ రాత్రి ప్రార్ధనారాధన, పరిశుద్ధాత్మ ప్రభంజనం






















**అత్యవసర ప్రార్థనా సహాయానికి ఫోన్లు : 0863-2354536, Cell : 9848113886**

## అద్భుతఘడియ T.V. కార్యక్రమాలు



| | | |
|---|---|---|
| ప్రతి సోమవారం<br>ఉదయం గం. 6-30 ని.ల కు<br>శుభవార్త T.V. ఛానెల్లో | ప్రతి మంగళవారం<br>ఉదయం గం. 6-30 ని.ల కు<br>ఆరాధన T.V. ఛానెల్లో | ప్రతి శనివారం రాత్రి<br>7.30 గంటల నుండి 8 గంటల వరకు<br>సువార్తవాణి<br>T.V. ఛానెల్లో<br>గుంటూరుజిల్లా |

Regd. No. : GTR/58/2009-2011
RNI. No. : APTEL/2008/26593

To

If undelivered please return to :
ADBHUTHA GHADIYA
P.O. Box - 306,
Kannavarithota 4th Line,
GUNTUR - 522 004. A.P. INDIA

Printed at : Prasanthi Graphics, Kannavari Thota, 6th Line, GUNTUR - 522 004.

# అద్భుతఘడియ

Volume-9, May 2010


Chief adviser




అడ్రస్ :

**అద్భుతఘడియ**

**మాస పత్రిక**

**పోస్టుబాక్స్ -306**

**హేనా మేన్షన్స్**

**222, కన్నావారితోట 4వ లైను,**

**గుంటూరు - 522004.**

A.P. ఇండియా



సంవత్సర చందా రూ. 200/-లు.

విడిప్రతి రూ. 20/-లు




## సంపాదకీయ శుభసందేశం

**ప్రభువైన యేసుక్రీస్తు వారి ఘనమైన నామములో**
**మన పాఠకులందరికీ శుభాకాంక్షలు.**

'అద్భుత ఘడియ' పత్రికా పాఠకులకు మన ప్రభువైన క్రీస్తు యేసు ఘనమైన నామములో శుభాకాంక్షలు. రాజకీయాలు మారిపోతున్నాయ్. వ్యక్తులు వారికివ్వబడిన ప్రాధాన్యతలు మారిపోతున్నాయ్. అగ్రదేశాలనబడి ఘనకీర్తి నందుకున్న దేశాలు ఆర్ధిక రంగంలో చతికిల బడ్తున్నాయ్. నైతిక విలువల అర్ధాలు. ధర్మ శాస్త్రాల కివ్వబడే నిర్వచనాలు మారిపోతున్నాయ్.ఇవ్వబడే న్యాయస్థాన తీర్పులను గూర్చిన భయాందోళనలు మిన్నంటుతున్నాయ్. ఆహ్లాదకరంగా జరుపుకోవాల్సిన పండుగలకు పదాతిదళాల పరిరక్షణ అత్యవసరమవుతోంది. కొత్త కొత్త రోగాలు, వైరసులు,విషజ్వరాలు, వింతైన రోగాలు ప్రజలను ప్రపంచంలో పిట్టల్లా రాల్చేస్తున్నాయ్; ప్రకృతి వైపరీత్యాలు, అకాల మరణాలు సంభావిస్తున్నాయ్. అధికధరలు మిన్నంటంతో, కరువులు, కాటకాలు, వర్షలేమి లేదంటే విపరీత వర్షాలు, వరదలు ప్రజలను ఉక్కిరి బిక్కిరి చేస్తూ వణికించే పరిస్థితులు, స్త్రీలపై మృగ మహారాజుల దాడులు, కన్నబిడ్డలపై సైతం కన్నతలిదండ్రుల అఘాయిత్యాలు ప్రపంచాన్నే వొక అస్థిర, అనైతిక అపాయకరమైన, అపవిత్ర, స్వార్ధపూరిత, కరుణలేని క్రూర పరిస్థితులలోనికి నెట్టివేస్తున్నాయ్.

అయితే అతి వేగంగా మారుతున్న, మారిపోతున్న పరిస్థితుల్లో మార్పులేని వాడు ప్రభువైన యేసుక్రీస్తు మాత్రమే! హల్లెలూయా ఆయన లోకరక్షకుడు (యోహాను4;42), మన రక్షకుడైన ప్రభువైన యేసుక్రీస్తు మహాదేవుడు (తీతు2;13). లోకరక్షణ నిమిత్తం, పాపులమైన మనలను ప్రేమించి తన ప్రాణాన్ని సిలువలో మన పాప ప్రాయాశ్చిత్తం నిమిత్తం బలిచేసిన ఏకైక నిజదేవుడు, ప్రేమామయుడు, మరణాన్ని గెలిచి పునరుత్థానుడై తిరిగి లేచిన సర్వశక్తి గల దేవుడు( EL-SHADDAI) మన ప్రభువైన యేసుక్రీస్తు మాత్రమే. ఆయన నామంలోమాత్రమే మనం రక్షింపబడగలం.(అపో.కార్య4;12) ఆయన నరావతారిగా వచ్చిన పరలోకపుతండ్రి (Heavenly father) సాక్షాత్ దేవాది దేవుడు.(యోహాను14;8-12) లోకారంభానికి ముందే వున్న అనాదికాల దేవుడు,అల్ఫా, ఒమేఘ ఆయనే(యోహాను8;58), ఆయన తిరిగి ఈ లోకానికి రాబోతున్నాడు. కానీ ఈ సారి లోక పాపం నిమిత్తం ప్రాణం పెట్టే దేవుని వధ గొర్రెపిల్లగా కాదు, లోకానికి తీర్పు తీర్చి వైరియైన సాతానును వాని అనుచరులను వాని అనుసరించే ప్రజలను పాతాళాని కప్పగించడానికి ప్రభువు రాబోతున్నాడు. తనను నమ్మిన వారిని విశ్వపాలకులుగా చేయబోతున్నాడు. వారి అంతిమ నివాసం నిరంతరం పరలోకంలోని ప్రభువుతోనే! కానీ ఆయన రాకడలోపటే అంతటా, అందరూ మారు మనసు పొందాలని ప్రభువు కోరుతున్నాడు(అపొ.కార్య17;30). అలా ప్రజలు తమ దుష్టత్వాన్ని వదలి నీతి మార్గంలో ప్రభువు వైపునకు మరలాలంటే, క్రీస్తు ప్రభుని ఎరిగిన ప్రతి వొక్కరూ తమ ఇరుగు పొరుగు వారికి, ప్రజావళి అంతటికి ప్రేమతో భయపడక ప్రార్ధనా పూర్వకంగా సువార్తనందించాలి(యెషయ40;9)

దూర ప్రాంతాలకు, దగ్గర ప్రాంతాలకు వెళ్లి సువార్త ప్రకటించలేని వారు కనీసం బ్యాంకుల్లో వ్యర్ధంగా మూలుగుతున్న మీధన సంచులను (మత్తయి 6;19) బయటికి లాగి శుభసందేశం ప్రకటిస్తున్న వారికి ఆర్ధికంగా సహాయపడి (లూకా9;16). ప్రభుని కొరకు ఆత్మలను సంపాదించుకునే ప్రక్రియలో సమాన భాగస్థులై సువార్తికులతో పాటు సమాన దైవాశీస్సులను, (1సమూయేలు30;20-25) తమ కోసం తమ బిడ్డలకోసం, తమ బిడ్డల బిడ్డలకోసం పరలోకంలో, ఇహలోకంలో సముపార్జించు కోవాలి. ఈ లోకంలో సంపాదించేదంతా యిక్కడే మనం వతలి వెళ్లాల్సి వుంటుంది. మన క్రియలు మాత్రమే మనలను వెంబడిస్తాయ్! మరచి పోకండి!

శరీరక దౌర్బల్యం, బలహీనతలున్నా ఎన్నొకష్ట నష్టాల కోర్చి దేవుని చేత ఎన్నుకొన బడిన దైవజనులు శాంతవర్ధన్ గారు కేవలం విశ్వాసంతో ఈ అక్టోబర్ నెలలో పులివెందులలో, North east india లలోని ప్రమాదకరమైన ప్రాంతాలు అస్సాం, నాగాలాండ్, మేఘాలయాలలోని శుభసందేశాల సభలు జరిగించ బోతున్నారు. కనీసం ప్రతి రోజు ఉదయం వొక అరగంట, సాయంత్రం వొక అరగంట కేవలం వారి కోసం, వారికుటుంబం కోసం, వారి సభల కోసం,Good news messengers వారి పలువిధ పరిచర్యల కోసం ప్రార్ధించి ధారాళంగా విరాళాలు పంపి ప్రభుని రాజ్య వ్యాప్తికి దోహద పడండి, మీ ప్రేమను మరచి పోవడానికి దేవుడు అన్యాయస్థుడు కాదు(హెబ్రి6;10).

ఇట్లు ప్రభువునందు-మీ ఎడిటర్ షాలి

**గమనిక : Online ద్వారా డబ్బు పంపేవారు ఖచ్చితంగా ఎప్పుడు, ఎంత డబ్బు ఎందుకు మాకు పంపారో వొక Post Card ద్వారా మాకు తప్పనిసరిగా తెలియజేయాలి.**

## Wedding Bells Congratulations

**1. SARADHA WEDS SAMARPANA JASHUVA AT DARSI**, 2. ANNIE WEDS NIRMALA AT CHIRALA

## ప్రభువునందు మృతులు ధన్యులు

**1.శ్రీ పులుకూరి అబ్రహాం గారు.(హైదరాబాద్),2.శ్రీమతి గంటా సరోజిని(గుంటూర్), 3.శ్రీమతి నయోమి (అనంతపూర్), 4.శ్రీ M.A.రత్నాకర్(కడప)**

గమనిక :- పాఠకులు ఈ కుటుంబసభ్యుల ఆదరణ నిమిత్తం ప్రార్థించండి. ఈ కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాం. - ఎడిటర్.

## 2010 సెప్టెంబర్ – బైబిల్ క్విజ్ సమాధానాలు

(1) యెష 36:3 (2) యిర్మీయా 52:30 (3) 1 సమూ 2:21 (4) 2 రాజు 2:9 (5) యోహాను 14:10-13 (6) యెబు 2:13 (7) న్యాయా 4:21 (8) యోవేలు 1:1 (9) మీకా 1:1 (10) నహూము 1:1

**విజేతలు : ఎవరూ లేరు**

## 2010 అక్టోబర్– బైబిల్ క్విజ్ ప్రశ్నలు

(1) మెసియా జన్మను ముందుగా ప్రవచించిందెవరు? (2) ఎవరు కుమారులు రథలకు ముందుగా పరుగెత్తుతారు ? (3) మిద్యానీయులు గిద్యోనును ఏమని పిలిచారు ? (4) సొలొమోనుకు లెబానోను నుంచి దేవదారు మ్రానులను పంపినదెవరు ? (5) ఇశ్రాయెలు జనాంగానికి రెండవ నాయకుడెవరు ? (6) దేవుడు సంహరించిన అహరోను కుమారులెవరు ? (7) అన్యజనుల్లో మొదటి క్రైస్తవుడు ఎవరు ? (8) జెకర్య రెండవ దర్శనంలోని కొమ్ములు ఎన్ని ? (9) ఎవరి కన్నీటి ప్రార్థన అంగీకరించ బడింది? (10) ఎవరి గుండె పగిలింది ?

మీ సమాధాన పత్రాలు ఆగస్ట్ 20 వ తేదీలోగా మాకు చేరేటట్లు 5 రూ॥ల రెండు పోస్టల్ స్టాంపులు కూడా మాకు జతచేసి పంపాలి. మా అడ్రస్ : అద్భుతఘడియ, బైబిల్ క్విజ్, P.O. Box : 306, గుంటూరు-522 004. ఇండియా.

### అద్భుతఘడియ యువతాపథకంలోని YOUNG PARTNERS కు ముఖ్య గమనిక

గతంలో మన అద్భుతఘడియ Young Partners లో చేరిన (ఈ సంవత్సరం చేరినవారుకాదు) వారు మీ ప్రస్తుత ఫోటోలను, మీ ప్రస్తుత వివరాలను మాకు పంపి మీ latest వివరాలను మా Computer లో పొందుపరచటానికి సహకరించమనవి. మీరు ప్రస్తుతం ఏం చేస్తున్నారో, ఎక్కడున్నారో ఎలా వున్నారో మీ కోసం బలంగా ప్రార్థించే నిమిత్తం మేము తక్షణం మీ ప్రస్తుత వివరాలన్నిటిని తెలుసుకోగోరుతున్నాం.

### మీ బిడ్డలను మన అద్భుతఘడియ YOUNG PARTNERS పథకంలో నేడే చేర్చండి

మీ బిడ్డల బంగారు భవిత నిమిత్తం నేడే మీ పిల్లలను మన అద్భుతఘడియ Young Partners Plan లో చేర్పించండి. Good News పరిచర్య నిమిత్తం వొక్కొక్కరికి రూ. 2000/-లు కానుకతో పాటు ఆ బిడ్డ నేటి 2 Passport Size ఫోటోలు, పుట్టినదేది, చదువు, వారి జీవితానికి అవసరమైన అక్కరలను వివరంగా మాకు వ్రాసి పంపండి.

**గమనిక :** ఈ కానుక మొత్తానికి 4 కంతులలో కూడా వొక్కొక్కటి రూ. 500/-లు చొప్పున పంపవచ్చును.

### మీ కానుకలు పంపాల్సిన విధానం

Good News Messengers వారి 12 రకాల పరిచర్యల నిమిత్తం మీ చెక్కులు, డ్రాఫ్టులు Good News Messengers పేరు మీద క్రింది అడ్రసుకు పంపండి.

**బిషప్ డా॥ M.S. శాంతవర్ధన్ డైరెక్టర్, గుడ్‌న్యూస్ మెసెంజర్స్,**

**ఎల్షద్దాయ్‌చర్చి, 222 కన్నావారితోట 4వ లైన్, గుంటూరు - 522 004. ఆంధ్రప్రదేశ్. ఇండియా.**

గమనిక : మీ **M.O.** లు కూడా పై అడ్రసుకు పంపవచ్చును.



## ఈ మాసం దైవసందేశం

## ఆత్మలను సంపాదించు-అందరికి మేలు చెయ్

**బిషప్ డా॥ శాంతవర్ధన్ గారు**

# తీర్పు

ప్రతి నెల 2 శనివారం రాత్రంతా గుంటూరులోని మా ఎల్షద్దాయ్ చర్చిలో నేను సంపూర్ణ రాత్రి ప్రార్ధనారాధన జరిగిస్తుంటాను.కొన్ని వందల మందికి వ్యక్తిగతంగా కౌన్సెలింగ్ చేసి ప్రార్ధించిన తర్వాత నేను రాత్రంతా ప్రజలు మన పరిచర్యల ద్వారా పొందిన మేళ్లను గూర్చిన సాక్షాలు వింటూ దేవుని స్తుతించి ఆరాధించి దైవ సందేశమిచ్చి చివరి ఆశీర్వాదమిచ్చి మేడగదిలో వున్న చర్చి మెట్లను దిగి వచ్చే సమయంలో నేనెంతగా అలసిపోయి వుంటానో మాటల్లో వర్ణించలేను.ఆత్మ ఎల్లప్పుడూ సిద్ధంగానే వున్నా (పరిచర్య జరిగించడానికి) శరీరం బలహీనమైంది గదా!(మత్తయి27;41).అందులోను ఆత్మ, శరీరం ఎప్పుడూ బద్ధవిరోధులుగా వ్యవహరిస్తుంటాయ్ !(గలతి5;17).దేవుడెందుకో ఈ లోకరీతిగా ఎన్నికలేని వారిని, తృణీకరింప బడిన వారిని, బలహీనులనే తన పరిచర్యకై ఏర్పరచు కుంటాడు ప్రభువు (1కొరింధి1;29).అయితే నేనెప్పుడు (శరీరికంగా) బలహీనుడనో, అప్పుడు (ఆత్మీయంగా) బహుబలవంతున్ని (2కొరింధి12;10) మన బలహీనతలో ప్రభునిబలం ఆయనకృప ద్వారా పరిపూర్ణమవుతుంది.

మెట్లన్నీ ఏకథాటిగా దిగలేక మెట్ల మధ్యలో గల చప్టా మీద కుర్చీవేయించి నేను కూర్చున్నాను. ఎప్పుడెప్పుడు మెట్లన్నీ దిగడం పూర్తి చేసి ఇంట్లోనికి వెళ్లి పడక మీద పడిపోయి గాఢ నిద్రలోనికి జారిపోదామా అనిపించే సమయమది ఒక సారి తటాలున వొక యువకుడొచ్చి నా ముందు మోకరించి నా పాదాలు పట్టుకొని కన్నీరు విడువడం ప్రారంభించాడు.వెనువెంటనే అతనితో వచ్చిన యింకొక యువతి కూడా అతని ప్రక్కన మోకరించి కన్నీరు కార్చసాగింది.నా అలసట ఎగిరిపోయి Alert అయ్యాను.'ఎవరు మీరు? మీపేరేంటి? ఎక్కడ్నుండి వచ్చారు?' అని వారిని ప్రశ్నించాను. ఆయువకుడు తానెవరో, తన పేరేంటో చెప్పాడు. తన భార్యను కూడా పరిచయం చేసి తమకు బాప్తీస్మమివ్వాలని కోరాడు. నేను దిగ్భ్రమ చెందాను. చాలా కాలం క్రితం జరిగిన సంగతులు నా మనసులో (Flash back) తళుక్కుమన్నాయ్.

ఒక తల్లి, అంగవైకల్యం గల ఆమె కుమార్తె ఎంతో కష్టపడి మేడ మెట్లన్నీ ఎక్కి వచ్చి ప్రతిసారి నేనెంత అభ్యంతర పెట్టున్నా వినక నా కాళ్లు పట్టుకొని ఏడ్చేవారు. హత్యానేరంపై జిల్లా కోర్టులో యావజ్జీవ శిక్ష విధింపబడిన తన కుమారుని విడుదలకై ప్రార్ధించమని ఆ తల్లి నన్ను ఎంతో వేడుకునేది. తన అన్న ఆవేశంలో ఆ హత్య జరిగించాడని కాబట్టి తన మంచి అన్నయ్యకు కనీసం హైకోర్టులో అయినా విముక్తి దొరికేలా ప్రార్ధించమని కోరేది.'మంచి వాడైతే హత్య ఎందుకు చేశాడు?' అని ఆ పిల్లను నిలదీసి అడగాలనిపించేది.నాకు ఆత్మ నన్ను అలా అడగనివ్వలేదు.

'నీవు 5 మంది భర్తలను పెళ్లాడి, తిరిగి యింకొక వ్యక్తిని అక్రమంగా ఎందుకు వుంచుకున్నావ్?' అని ప్రభువు సమరయ స్త్రీని ప్రశ్నించలేదు 'నీవు చాలా అవినీతిపరునివి, లంచగొండివని విన్నాను. నీ కోసం నరకాగ్ని జ్వాలలు కనిపెట్టుకొని వున్నాయ్' అని యేసు ప్రభువు పొట్టి జక్కయ్యను ప్రశ్నించి గద్దించలేదు. కేవలం అతని ప్రేమ పూర్వక ఆతిధ్యాన్ని సంతోషంగా స్వీకరించాడు. అంతే! ప్రభుని ప్రేమ ప్రభుని సన్నిధి, అతని అతని బ్రతుకునే మార్చేసింది. చీకటిగా వున్న గదిలో వొక క్రొవ్వొత్తి (Candle) వెలిగించి పెడితే చాలు! చీకటి దానంతకది అదృశ్యమైపోతుంది.

మనుష్యులతో మాట్లాడేటప్పుడు ఆత్మనింపుదల కలిగి ఆత్మ నడుపుదలతో మాట్లాడడం ఎంతైనా ముఖ్యం ప్రతి సారి వారి అభ్యర్ధనలు వింటూ మౌనంగా తల ఆడించేవాన్ని. ఆ హంతకుని శిక్ష కొట్టివేయబడాలి అని ప్రార్ధించడానికి మాత్రం నాకు మనసొచ్చేదికాదు. 'వానికి శిక్ష విధించబడడం సబబే!' అని నా మనసు నాతో వాదించేది."కనికరము చూపని వాడు కనికరము లేని తీర్పుపొందును.; కనికరము తీర్పును మించి అతిశయపడును"

(యాకోబు 2.13) అనే ఈ వాక్యాన్ని అంతరంగంలో ప్రతిధ్వనింప చేసేవాడు ఆత్మ తండ్రి. 'వాడు చేసిన పాపం గాలిలో కలిసి పోతుందా? చేసిన నేరం వూరికే పోదు. దానికి మూల్యం చెల్లించబడాలి! గనుక నీవు ప్రార్థించకు.వాని నిమిత్తం నీవు. ప్రార్దించినా ప్రయోజనంముండదు'. అనేక శారీరకమైన (Soulish spirit) మనసు.పరలోక తండ్రి మన అందరి దోషం ఆయన మీద మోపాడు గదా! (యెషయా 53-5) అన్యాయపు తీర్పు పొందినవాడై అతడు కొనిపోబడ్డాడు. మన అతిక్రమములను బట్టి ఆయన మొత్తబడ్డాడు.(యెషయా 53-8) నీతిమంతుడై ఆ సేవకుడు (యేసు) తనకు కలిగిన వేదనను చూచి తృప్తి పొందాడు. ఆయన (నేరస్తులందరి) జనుల దోషములనుభరించి తనకున్న అనుభవ జానముచేత అనేకులను (పాపాలు వొప్పుకొని ఆయన బలియాగములో విశ్వాసముంచి ఆయనను ఆశ్రయించే వారందరిని) నిర్దోషులుగా చేయును.(యెషయా 53-11).----ఏలయనగా మరణమునొందునట్లు అతడు తన ప్రాణమును ధారపోసెను. అతిక్రమము చేయువారిలో ఎంచబడిన వాడాయెను. అనేకుల పాపమును భరించుచు, తిరుగు బాటు చేసిన వారిని గూర్చి విజాపనము చేసెను. (యెషయా 53-12) .పాపములను క్షమించుటకు భూమి మీద మనుష్యకుమారునికి అధికారముంది. (మార్కు 2-10).ఎందుకంటే ఆయన మాత్రమే దేవుని గొర్రెపిల్లగా మానవాళి పాపమంతటి నిమిత్తం సిలువలో దేవుని కంగీకారమైన ప్రాయశ్చిత్త బలిగా తన ప్రాణాన్ని ధారవోశాడు. మనమింకనూ బలహీనులమైయ్యుండగానే క్రీస్తు యుక్త కాలమున భక్తి హీనుల కొరకు (నీతిమంతుల కొరకు కాదు- దేవుడొక్కడే తప్ప ఈ విశ్వములో నీతిమంతుడు వొక్కడు కూడా లేడు) చనిపోయెను (రోమ 5-6). ఈ విశ్వములో నీతిమంతులడు వొక్కడు కూడాలేడు చనిపోయెను. (రోమ 5-6)."కాబట్టి యిప్పుడు క్రీస్తు యేసు నందున్న వారికి 'ఏ శిక్షావిధియు లేదు" (రోమ 8-1)."పాపులను రక్షించుటకు క్రీస్తు యేసులోకమునకు వచ్చెనను వాక్యము నమ్మదగినదియు పూర్ణాంగీకారమునకు యోగ్యమైనదియునైయ్యున్నది.(1తిమోతి 1-15).

పరిశుద్ధాత్ముడు యిలాంటి వాక్యాలన్నీ ఎత్తి చూపి వాక్యజలంలోనా ఆత్మకు ఉదక స్నానము చేవయించి స్వనీతి ధోరణి(self-righteous)నుండి నన్ను విమోచించిన తర్వాత అతని విడుదలను గూర్చి సంపూర్ణ సమ్మతితో ప్రార్ధించడం ప్రారంభించాను. ఎందుకంటే నిర్దోషి, నిష్పాపి అయిన ప్రభువతని నేరం నిమిత్తం సిలువలో శిక్షను భరించాడు.

బెయిల్ (Bail) మీద జైలు నుండి బయటికి వచ్చిన అతడు మా All Night Prayer కు వచ్చి వాక్యం విని రక్షింపబడినా, నేనేమంటాననే భయంతో నన్ను కలువకుండానే వెళ్లి పోయేవా. ఆశ్చర్యకరంగా అతని కేసు హైకోర్టులో కొట్టివేయబడింది. హల్లేలూయా! అతడు విడుదల చేయబడ్డాడు. ఇప్పుడతడు సతీసమేతంగా బాప్తిస్మం పొంది జీవితాంతం ప్రభుని మార్గంలో నడవాలని కోరుకుంటున్నాడు. దేవునికి స్తోత్రం!

## తీర్పు తీర్చడానికి ప్రభువీలోకానికి రాలేదు.

తీర్పు తీర్చడానికి ప్రభువీలోకంలోనికి రాలేదు.(యోహాను 12-47).
నశించిన దాని వెదకి రక్షించడానికే ఆయన ఈలోకంలోనికి (మొదటిసారి) ఏతెంచాడు.(లూకా 19-10) .తప్పులెన్నటానికి, నేరాలు మోపడానికి నేరస్థులను పట్టుకొని శిక్షంచడానికి ఆయన ఈలోకంలోనికి రాలేదు.

అందుకే వొకడు యేసు ప్రభుని దగ్గర కొచ్చి తనకు, తన సహోదరునికి మధ్యగల ఆస్తి తగాదాను పరిష్కరించి, తన సహోదరుడు తనకు ఆస్తిపంచి పెట్టేలా అతనికి చెప్పమని ప్రభుని వేడుకొంటే ప్రభువు అలా ఆదేశించయడానికి నిరాకరించాడు.

"ఓయీ! మీ మీద తీర్పరిగానైనను, పంచిపెట్టువానిగానైనను నన్నెవడు నియమింయాడు?' అని ప్రశ్నించాడు(లూకా 12-13,14).యేసు ప్రభువు ఈలోకానికి మొదటిసారి తీర్పరిగా (Judge) గా పంపబడలేదు. అందుకే ఆయన యిలాగన్నాడు."ఎవడైనను నా మాటలు వినియు వాటిని గైకొనకయుండిన యెడల నేనతనికి తీర్పుతీర్చను. నేను లోకమునకు తీర్పు తీర్చుటకురాలేదు గాని లోకమును రక్షించుటకే వచ్చితిని"(యోహాను 12-47).

## తీర్పు తీర్చకుడి!

మనందరం ప్రాధమికంగా నేరస్థులమే. మనమందరం ఏదో వొక విషయంలోసదా తప్పి పోతూనేవున్నాం. అందుకే యాకోబు భక్తుడు 'అనేక విషయములలో మనమందరమూ తప్పిపోవుచున్నాము" అని చెబుతున్నాడు.

(యాకోబు 3:2).పాపము చేయని నరుడు వొక్కడును లేదు. అని మహా జ్ఞానియైనా సొలొమోను ప్రకటిస్తున్నాడు.(1రాజులు 8:46).'నీతిమంతుడు లేదు. ఒక్కడును లేదు' అని పౌలుభక్తుడు కూడా ప్రకటించాడు.(రోమా 3:11).
"యెహోవా నీవు దోషములను కనిపెట్టి చూచినయెడల ప్రభువా ఎవడు నిలువగలడు?"అయినను జనులు నీయందు భయభక్తులు నిలుపునట్లు నీయొద్ద క్షమాపణ దొరుకును"(కీర్తన 130:3-4) అని కీర్తన కారుడు ప్రకటిస్తున్నాడు.
ఒక నేరస్తునికి యింకొక నేరస్తుని పైన నేరారోపణ చేయడానికి అధికారం లేదు. ధర్మశాస్త్రంలో ఏచిన్న విషయంలో తప్పిపోయినా అన్ని విషయాల్లో తప్పిపోయినట్లే (యాకోబు 2:10-12).అందుకే ప్రభువీలాగున సెలవిచ్చాడు."మీరు తీర్పు తీర్చకుడి. అప్పుడు మిమ్మును గూర్చియు తీర్పుతీర్చబడదు. మీరు తీర్చు తీర్పు చొప్పుననే మిమ్మును గూర్చియు తీర్పు తీర్చబడును మీరు కొలుచు కొలత చొప్పుననే మీకును కొలవబడును(మత్తయి7:1-2).

## తీర్పు తీర్చుటకు శిక్షవిధించుటకు ప్రభువే యోగ్యుడు.

## నేరాలు మోపేవాడు సాతానే!

తీర్పు తీర్చడానికి అధికారం కేవలం క్రీస్తు ప్రభునికి మాత్రమే వుంది. " దేవుని చేత ఏర్పరచబడిన వారి మీద నేరము మోపువాడెవడు? నీతిమంతులుగా తీర్చువాడు దేవుడే! శిక్షవిధించువాడెవడు? చనిపోయిన క్రీస్తుయేసే! అంతేకాదు, మృతులలో నుండి లేచిన వాడును, దేవుని కుడిపార్శ్వమున ఉన్నవాడును, మన కొరకు విజ్ఞాపనము చేయువాడును ఆయనే" (రోమ 8:33-34).
తాను పిలిచిన వారిని నీతిమంతులుగా తీర్చి మహిమ పరచేవాడు కూడా ప్రభువే! (రోమ 8:30).
"కాబట్టి తీర్పు తీర్చు మనుష్యుడా! నీ వెవడవైనా సరే నిరుత్తరుడవై య్యున్నావు. దేని విషయంలో ఎదుటి వానికి తీర్పు తీర్చు చున్నావో దాని విషయంలో నీవే నేరస్థుడవని తీర్పు తీర్చు కొనుచున్నావు.--- నీవు దేవుని తీర్పును తప్పించుకొందునని అనుకొందువా?దేవుని అనుగ్రహము మారుమనస్సు పొందుటకు నిన్ను ప్రేరేపించుచున్నదని ఎరుగక, ఆయన అనుగ్రహైశ్వర్యమును,సహనమును ధీర్ఘశాంతమును తృణీకరించుదువా? --- ఉగ్రత దినమందు అనగా దేవుని న్యాయమైన తీర్పు బయలు పరచబడు దినమందు నీకు నీవే ఉగ్రతను సమకూర్చుకొనుచున్నావు" (రోమ 2:1-5).
కొందరు పడిపోయిన దైవజనుల విషయం బహు చులకనగా మాట్లాడ్తూ వారికి తీర్పు తీర్చేస్తుంటారు. అలా చేయడానికి మన కెంత మాత్రం అధికారం లేదు. వారు దేవుని సేవకులు. మనము నియమించుకున్న మన సేవకులు కాదు. "పరుని సేవకునికి తీర్పు తీర్చుటను నీ వెవడవు? అతడు నిలిచి యుండుటయైననూ, పడియుండుటయైనను అతని సొంత యజమానుని పనియే: అతడు నిలుచును. ప్రభువతనిని నిలువబెట్టుటకు శక్తి గలవాడు" (రోమ 14:4)
ప్రేమ అనేక పాపములను కప్పుతుంది. (1పేతురు 4:8). వ్యభిచారములో పట్టబడిన స్త్రీకి శిక్షవిధించడానికి అర్హత కలిగిన ఏకైక వ్యక్తి ప్రభువే! కానీ ప్రభువామెకు శిక్ష విధించక ప్రేమతో హెచ్చరించి మరణశిక్షనుండి ఆమెను

"నీతిమంతుడు ఏడుమారులు పడినను తిరిగి లేచును" (సామెతలు 24:16). తప్పించి కాపాడి పంపాడు (యోహాను 8:11).జెకర్యా 3 వ అధ్యాయంలో మొదటి ఏడు వచనాలు చదివితే సాతానే మన మీద నేరాలు మోపేవాడని స్పష్టమవుతోంది. కానీ మన విజ్ఞాపనకర్తయైన ప్రభువు మలిన వస్త్రధారియైన యాజకుడు యెహోషువాను చూసి అతని గద్దించక నేరాలు మోపుతున్న సాతానునే గద్దించాడు. యెహోషువా మలిన వస్త్రాలు తొలగించి అతనికి నూతన వస్త్రాలు తొడిగించి (చెడు తలంపులు రాకుండా) అతని తలపై తెల్లని తలపాగా పెట్టబడాలని ఆజ్ఞాపించాడు. హల్లెలూయా! అమెరికాలో ప్రసుతం గొప్ప సేవ చేస్తున్న భక్తుడు పడిపోయాడని, ఆ భార్యభర్తలు విడాకులు తీసుకున్నారని, అట్లాంటానుండి అనేక సంవత్సరాలుగా గొప్ప T.V. పరిచర్య చేస్తున్న భక్తునికి భార్య విడాకులిచ్చిందని, బెంగ్లూర్‌లో మహాగొప్ప Charismatic పరిచర్య జరిగిస్తూ అనేక ఆత్మలను ప్రభునికై గెలుచుకుంటున్న భార్య భర్తలు విడిపోయారనే వార్తలు విన్నప్పుడు సంఘం కలవరపడనక్కర లేదు. వారిని తీవ్రవిమర్శలకు గురిచేసి తీర్పుతీర్చ నక్కరలేదు.
విశ్వాసులు పడిపోయిన భక్తులను గూర్చి వింతైన వ్యాఖ్యలు చేస్తూ వారి గతిని గూర్చి యింకా చిలవలు, పలువలు చేర్చి దుష్ప్రచారం చేయకూడదు. సౌలు మరణాన్ని గూర్చి విరోధులకు తెలియడాన్ని దావీదు ఇష్టపడలేదు (11 సమూ 1:18-20).

దేవుని చేతులలో బలంగా వాడబడ్తున్న దైవజనుల పైనే సాతాను మహాక్రోధముతో తన అగ్ని బాణములు విసిరి నాశనం చేయడానికి సదా ప్రయత్నిస్తుంటాడు. కాబట్టి ప్రతివొక్కను అటువంటి దైవజనుల నిమిత్తం ఆసక్తితో ప్రార్థించటమే కాక తమ్మును తాము కాపాడు కోవాలి. దేవుని యందు నిరంతరం భయము కలిగి, దేవుని వాక్య ఖడ్గంతో సాతానును చీల్చి చెండాడాలి. దేవుడిచ్చే సర్వాంగ కవచం ధరించుకోవాలి (ఎఫెసి 6:10-20). భయంతో, వణకుతో మన స్వరక్షణను కొనసాగించుకోవాలి (ఫిలిప్పి 2:12).

"తాను నిలుచుచున్నానని తలంచుకొనువాడు పడకుండునట్లు జాగ్రత్తగా చూచుకొనవలెను" (11 కొరింధి 10:12).

"నా సహోదరులారా! మీలో ఎవడైనను సత్యము నుండి తొలగిపోయినప్పుడు మరియొకడు అతనిని సత్యమునకు మళ్లించిన యెడల, పాపిని వాని తప్పుమార్గముల నుండి మళ్లించువాడు మరణమునుండి యొక ఆత్మను రక్షించి అనేక పాపములను కప్పి వేయునని తాను తెలిసికొనవలెను" (యాకోబు 5:19-20).

## అస్సాం, మేఘాలయ, నాగాలాండ్ రాష్ట్రాలలో శుభసందేశ మహాసభలు

(2010 అక్టోబర్ 14 నుండి 31వ తేది వరకు)

## దైవసందేశకులు

బిషప్.డా. M.S.శాంతవర్ధన్ గారు(గుంటూరు)

### సంగీత విభావరి

డా.జేకి గారు (Musicologist) విజయవాడ ప్రార్థించండి. ఈ సభలలో పాల్గొని సేవచేసేబృందానికి కనీసం 1 లక్ష రూ॥లు అవసరం. ప్రేరేపించబడిన వారు మీ కానుకలను పంపిదైవాశీస్సులను పొందండి

### వరుడు కావలెను

1. B.Tech (Mechanical) చదివి Pune లో చేస్తున్న 25సం॥రాల యువతికి వరుడు కావలెను (Jyothi)(ఎత్తు5'2")

2. 26సం॥రాల B.D.S చేసి Raxhanl లో Work చేస్తున్న యువతికి వరుడు కావలెను.

### వధువు కావలెను

1. ఆస్ట్రేలియాలో Project Leader గా work చేస్తున్న 32 సం॥రాల యువకునికి దైవ భయం కల్గిన యువతి కావలెను. (G.K.V-ONG)

2. M.C.A చదివి Software Engg గా పనిచేస్తున్న 31సం॥రాల యువకునికి వధువు కావలెను. (Sam)(ఎత్తు5')

## 13.మహాద్భుత స్వస్థత

పని కోసం నా భర్త Hyderabad వెళ్ళాడు. విపరీతమైన వాంతులు, విరోచనాలతో Hospital కు తీసుకెళ్ళినప్పుడు, డాక్టర్లు పరీక్షించి నాడికూడా అందడం లేదు ఇలాంటి స్థితిలో మేము అతన్ని చేర్చుకోము అన్నారు. Sugar కూడా వుందన్నారు. కాళ్ళు, చేతులు పొట్ట వుబ్బిపోయాయి. కంటి చూపులేదు. నోటిమాట లేదు. శరీరమంతా నల్లగా కమిలిపోయింది. ఇటువంటి స్థితిలో మేము శాంతవర్ధన్ అయ్యగార్కి ఫోన్ చేస్తే భయపడవద్దు. యేసయ్య అతన్ని బ్రతికిస్తున్నాడు అని చెప్పారు. నిజంగానే యేసయ్య బ్రతికించాడు. మళ్ళీ వేరేచోట పరీక్షలు చేస్తే Sugar లేదు, కిడ్నీలు బాగున్నాయ్ అన్నారు.

–శ్రీమతి.అన్నమ్మ, లాం



## 14.పరీక్షలలో ఘన విజయం

అత్యంత ప్రియమైన డా॥శాంతవర్ధన్ అంకుల్

2005వ సం॥నుండి నేను మన అద్భుతఘడియ యువత పథకంలో(Y.P.P) సభ్యురాలిగా వున్నాను. అప్పటినుండి నా జీవిత కాలమంతటిలో దేవుడు నాకు అద్భుతంగా తోడై నడిపిస్తూ, నా విద్యలో అత్యధిక విజయాన్ని దయచేస్తూ వస్తున్నాడు.

ప్రస్తుతం నేను B.Tech.Final year చదువుతున్నాను. ప్రతి సం॥మా కాలేజిలో నన్ను Eng.పరీక్షలలో ప్రథమ స్థానంలోనే వుంచుతూ వస్తున్నాడు. ఈ సారైతే ఎంతో కాలం నుండి నేను ఆశిస్తూ ఎదురు చూసున్న. 90% మార్కుల ఉత్తీర్ణతను నాకు పరీక్షల్లో దయచేసి మా కాలేజిలో ప్రథమ స్థానంలో నిలిపాడు. అంతేగాక JNTU University పరీక్షల్లో మా బ్రాంచి లో నేను University First గా నిలబడ్డాననే విషయం తెలుసుకొని మిక్కిలి ఆనందాశ్చర్యాలతో దేవున్ని స్తుతిస్తూ మీ ప్రార్థనలకై మీకు కృతజ్ఞతలు తెలుపుకొనుచున్నాను. దేవుని కృప, మీ ప్రార్థనలే లేకుంటే యిటువంటి ఘనత నాకు ఎన్నటికి దక్కేది కాదు.

–కుమారి.ప్రిస్కిల్లా,వాసంతి, సికింద్రాబాద్

# ముఖ్య గమనిక

మీ బిడ్డలను నేడే 'అద్భుత ఘడియ' యువతాపథకం Young Partners Plan లో చేర్పించి వారి బంగారు భవితకు పునాదులు వేసుకోండి. పరిచర్యకై 2వేల రూపాయలు పంపి పరిచర్యలో పాలిభాగస్తులై దైవాశీసులు పోందండి

మీ బిడ్డ పాస్‌పోర్ట్ ఫోటోలు రెండు, జన్మదిన విద్య వివరాలు, తలిదండ్రుల పేర్లు, అడ్రస్ తక్షణం పంపండి

## మీ చెక్కులు,డ్రాఫ్టులు

Good News Messengers పేరు మీద
క్రింది అడ్రసుకు పంపండి
Dr.M.S.Santha Vardhan
Director. Good news Messengers
'EL-SHADDAI' Church
Kannavarithota 4th line
Guntur-522004(A.P)

## సత్యసాక్ష్యాలు

**దైవజనులు శాంతవర్ధన్‌గారు ప్రార్థించినప్పుడు యేసుప్రభువు తమకు చేసిన అద్భుతాలను గూర్చి ప్రజలిచ్చిన బహిరంగ సాక్ష్యాలు**

**"......మీ దేవుడైన యెహోవాను నమ్ముకొనుడి. అప్పుడు మీరు స్థిరపరచబడుదురు. ఆయన ప్రవక్తలను నమ్ముకొనుడి. అప్పుడు మీరు కృతార్థులగుదురు"-2 దిన 20;20**

### 1.పోయిన కంటి చూపు తిరిగొచ్చింది

నేను Office లో పనిచేస్తుండగా అఖాస్మాత్తుగా నా కంటి చూపు పోయింది. ముందు నాకళ్ళముందు ఏవో మెరుపులు, నక్షత్రాల వలె కన్పించి తర్వాత పూర్తిగా అంధకారమయమై పోయింది. ఎంత గింజుకున్నా చూపురాలేదు. ఏమి కనబడలేదు. ఏమి చేయాలో పాలుపోలేదు. అతికష్టం మీద తడుములాడి, బల్ల మీద Cell of Phone అందుకొని శాంతవర్ధన్ గారి నంబర్‌కు ఫోన్ చేసి నా పరిస్థితిని కన్నీళ్ళతో వివరించాను. వెంటనే ఆయన ప్రార్థించి నీ కంటి నరాలను అదిమి పట్టిన సాతానును నేను ఆత్మలో చూస్తున్నాను ఆ సాతానును నేనిప్పుడే గద్దిస్తున్నాను. నీకు చూపు వస్తుందని చెప్పి సాతానును గద్దించి ప్రార్థించారు. వారలా ప్రార్థించిన వెంటనే నాకు కనుచూపు తిరిగి వచ్చింది. యేసయ్యకు కోటాను కోట్ల స్తోత్రములు .ప్రార్థించిన దైవజనునికి నా వందనములు.
-శ్రీమతి. సరిత, విజయవాడ

### 2.కుమారుడు రేప్ కేసునుండి విడుదల-కుమార్తెకు మగబిడ, నాకు స్వస్థత

నేను క్రమంగా మీరు గుంటూరులో, విజయవాడలో నిర్వహిస్తున్న సంపూర్ణ రాత్రి మహిమాన్విత సభలకు హాజరవుతున్న ఫలితంగా నాకు కుటుంబంలో ఎన్నో అనేకమైన అద్భుతాలను యేసయ్య జరిగిస్తున్నాడు. ముఖ్యంగా కొందరు విరోధులు నా కుమారుని రేప్ కేసులో యిరికించి జైలుకు పంపించారు. నేనెంతగానో కృంగిపోయి ఎట్టి సహాయం నిరీక్షణ లేని స్థితిలో మిమ్మును ప్రార్ధించమని కోరినపుడు మీరు ప్రార్ధించి భయపడకండి! కేసు కొట్టి వేయబడ్తుందని' పెలవిచ్చారు. ఆశ్చర్యకరంగా, మీ ప్రార్ధనా ఫలితంగా కేసుకొట్టి వేయబడింది. యేసయ్య గొప్ప అద్భుతాన్ని జరిగించాడు. అంతేగాకుండా నా కుమార్తె ప్రసవం కష్టమై ఆపద స్ధితిలో వుండగా మీరు ప్రార్ధించి భయపడకండి దేవుడు అద్భుతం చేస్తున్నాడు. అపాయం తొలగిపోతుంది. మగబిడ్డ జన్మిస్తాడని చెప్పారు. అదేవిధంగా ఆపద తొలగిపోయి, ఆమె మగబిడ్డను ప్రసవించింది. ఇదంతా యేసయ్య కృప, మీ ప్రార్ధనా ఫలితం. అంతేగాకుండా నేను అస్వస్థతలో వున్నప్పుడు మీ ప్రార్ధనలు నన్ను లేపాయి. నన్ను యేసయ్య స్వస్ధపర్చాడు. మీరు ప్రార్ధించి యిచ్చిన నూనెను, నేను ఆస్పత్రులను సందర్శిస్తూ రోగలకు ఆ ప్రార్ధనా నూనె వ్రాసి ప్రార్ధిస్తుండగా అనేకమైన అద్భుతాలను దేవుడు జరిగిప్తున్నందును బట్టి మిమ్మును బట్టి నేనెంతగానో సంతోషిస్తూ లక్షలాది మందికి దీవెన సాధనంగా వున్న మీకు దేవుడింకా ధీర్ఘాయుష్షును బలమును, ఆరోగ్యాన్ని దయచేసి అష్టైశ్వర్యాలను కలుగజేయాలని ప్రభుని సదా వేడుకుంటున్నాం.
-పాస్టర్. దాస్, పొలకంపాడు

### 3.తీవ్రమైన గుండె నొప్పినుండి విడుదల

నాకు ఒక రోజు రాత్రి భయంకరమైన Chest pain వచ్చింది. ఎడమ వైపు వచ్చిన ఆ నొప్పికి తాళ లేక నేను చనిపోతా నేమో అని తలపోసాను. పిల్లలను పిలిచే శక్తి కూడా లేదు. అఖస్మాత్తుగా వచ్చిన నాకుతురు నా పరిస్థితి చూసి ఎంతో భీతి చెంది వెంటనే Hospital కు తీసుకు వెళ్తానంది. ఐతే నేను ముందు నాకుమార్తెను Guntur కు Phone చేసి శాంతవర్ధన్ గారి ప్రార్ధనను కోరమన్నాను. ఆ సమయంలో శాంతవర్ధన్ గారు నన్ను ఆదరించి, ప్రార్ధించి, భయపడకు, ప్రభువు నిన్ను ముట్టున్నాడు. నీకు ఏహాని సంభవించదు. కావాలంటే నీవుHospital కు పోవచ్చును. పోకపోయినా ఫర్వాలేదు అన్న వెంటనే నా గుండె నొప్పి తక్షణం మటుమాయమైంది. తర్వాత నేను ఏ డాక్టర్ దగ్గరకి వెళ్ళలేదు. గుండెనొప్పికి ఏ మందు తీసుకోలేదు. యేసయ్య నన్ను ముట్టి నందున ఈ రోజు నేను All night prayer కి వచ్చి సాక్ష్యం చెప్పగల్గుతున్నాను. – శ్రీమతి. ప్రమీల(నర్సింగ్ సూప. రిటైడ్) వైజాగ్

"నిన్ను పిలుచుచుండె శ్రీయేసుడు
నిన్ను కోరుచుండె॥ నీ ప్రియ్యుడు
నిలువకింక పాపమందు॥ నిలువకింక శాపమందు
నీ ప్రభుని చేరుకో--- " ॥నిన్ను॥ అని మొత్తం వ్రాసి ఆమెకు దినిపించాను అప్పటికప్పుడు
ఆ పాట వింటూ ఆమె కన్నీళ్ల పర్యంతమైంది.
పాట వింటూ,వింటూనే మోకరించి క్రీస్తు ప్రభుని తన హృదయంలోనికి చేర్చుకొంది.
ఇండియాకు వచ్చిం తర్వాత ఆ పాటకు కొత్త సంగీత బాణి ఏర్పరచి 'నిను పిలుచు చుండె శ్రీయేసుడు"
అని ఆ పాత పాటనే వినూత్న పరచి పాడడం ప్రారంభించాను.

(సశేషం).

పులివెందుల పట్టణంలో గొప్ప సేవ జరిగించబడింది. దాని వివరాలను వచ్చే సంచికలో చూడండి. సహాయపడిన వారందరికి వందనాలు దేవుడు మిమ్ముకు దీవించును గాక!

## ముఖ్యగమనిక

Guntur కన్నావారి తోట 4వలైన్లో ఎల్షద్దాయ్ చర్చిలో క్రింది సమయాల్లో వచ్చి రోగులు, వివిధ అక్కరలలో వున్న వారు వచ్చి శాంతవర్ధన్ గారితో యితర ప్రార్ధనా యోధులతో ప్రార్ధనలు చేయించుకొన వచ్చును.

## సమయాలు

ప్రతి ఆదివారం ఉదయం 11గం॥లనుండి మధ్యాహ్నం 2గం॥ల వరకు

ప్రతి నెల రెండవ శనివారం రాత్రి 10గం॥లనుండి తెల్లవారు ఝాము 5గం॥ల వరకు

**విజయవాడ గాంధీ నగర్‌లోని** Press club లో

ప్రతి 3వ శనివారం సాయంత్రం 6గం॥ల నుండి రాత్రి 10గం॥ల వరకు

## 4.కేన్సర్ నుండి విడుదల

1996లో నాకు Cancer వచ్చింది. ఒక ఆంటీ నాతో శాంతవర్ధన్ గారితో ప్రార్ధన చేయించుంటే దేవుడు నీ Cancer బాగుచేస్తాడని చెప్పనా నేను నమ్మలేదు. మద్రాసు Cancer Hospital లో 40రోజులు పరీక్షలు జరిపి Operation చేసి నాగర్భంలోని ovaries తోలగించారు. తర్వాత శాంతవర్ధన్ గారి T.V.కార్యక్రమాలు చూసి ప్రభావితమై మేము ఎల్షద్దాయ్ చర్చికి వచ్చి సభ్యులమైనాము. అప్పటినుండి దేవుడు మా గృహంలో ఎన్నెన్నో అద్భుతాలను జరిగించాడు. మాఇద్దరు కుమారులను దీవించి వారికి ఇంజనీరింగ్ Coures లలో Seat లను అనుగ్రహించి మా కుటుంబ సభ్యులంతా రక్షింపబడి ఇక్కడే ఎల్షద్దాయ్ చర్చిలో బాప్తిస్మం తీసుకున్నాం. ఆత్మీయంగా కూడా నేను ఎంతో ఈ సంఘంలో అభివృద్ధి పొంది ఇక Cancer Checkup కి వెళ్ళడం మానివేశాను. కానీ Madras Hospital వారు Phone చేసి 2సంIIలనుండి నీవు వచ్చి Check up చేయించుకోవడం లేదు ఎందుకని అని అడిగితే నాకు భయంవేసింది. నీవు మళ్ళ Madras కు వెళ్ళాల్సిన అవసరం పడదని శాంతవర్ధన్ గారు ప్రార్ధించి చెప్పారు. కానీ యిటీవలే నారొమ్ములో నుండి రసి కారడం ప్రారంభస్తే నేను మద్రాసుకు వెళ్ళాలని చూస్తే అప్పుడున్న వర్షాలు, వరదల మూలంగా వెళ్ళలేక పోయాను. కానీ Hyderabad వెళ్ళి ఇండో అమెరికన్-Cancer Hospital కు వెళ్ళి చూపించు కున్నాను. రొమ్ములో గడ్డలను, సమస్తాన్ని క్షుణంగా వారు పరీక్షించారు. శాంతవర్ధన్ గారు ముందే ప్రార్ధించి చెప్పిన రీతిగా Negative Report వచ్చింది. నాకు Cancer లేదని వారు చెప్పారు. మన ప్రభుని నామమునకే నేను ఘనత కలుగును గాక!. మమ్మునెంతగానో ప్రేమించి, ధైర్యం చెప్పి, ప్రార్ధించే గొప్ప దైవజనులు శాంతవర్ధన్ గారిని బట్టి మేము దేవున్ని ఎంతగానో స్తుతిస్తున్నాను.

### కాశ్మీర్ నుండి మా మరిది రాక

మా మరిది Milatary లో పని చేసేవాడు. ఎంతమంది చెప్పినా ఎన్ని సంబంధాలు చూసినా పెళ్ళికి వొప్పుకోనేవాడు కాదు. అయితే వొక సారి All night Prayer కి వచ్చిన మా మరిదిని శాంతవర్ధన్ గారు 7సార్లు All night Prayer కి రమ్మని ఆదేశించారు. Milatary లో వుంటూ కాశ్మీరులో పనిచేస్తున్నప్పటికి దేవుని కృపవల్ల అతను All night Prayers కి రాగలిగాడు. దాంతో అతని మనసు మారిపోయి పెళ్ళి చేసుకోవడానికి ఒప్పుకున్నాడు. ఎవర్ని చూసి చేసినా అభ్యంతరం లేదన్నాడు. శాంతవర్ధన్ గారి ప్రార్ధనల వల్ల యిప్పుడాయన పెండ్లి జరిగిపోయింది. దేవుడాయనకు ఒక చక్కని కుమారున్ని కూడా ప్రసాదించి ప్రమాదకరమైన కాశ్మీరు నుండి పంజాబుకు బదిలీ దీవెనను కూడా అనుగ్రహించాడు. శాంతవర్ధన్ అంకుల్ గార్ని యిలాగే అక్షలాది మందికి దీవెన కరంగా దేవుడు వాడుకోవాలని మేము సదా ప్రార్ధిస్తున్నాం.

-శ్రీమతి. శాంతిసుధ, సిరిపురం

## 5.వుద్యోగ దీవెన-గృహ దీవెన

నా భర్త త్రాగుబోతుగా, తిరుగుబోతుగా వుండి అకస్మాత్తుగా చనిపోయాడు. నాకిద్దరు పిల్లలు. పుట్టినింటి నుండిగానీ, అత్తగారింటి నుండి గానీ ఎటువంటి సహాయం నాకు అందలేదు. నేనెంతగానో జబ్బుపడ్డాను. నేను నిరుపేదరాలిని. అయ్యగారి అద్భుతఘడియ T.V. కార్యక్రమాలు చూసి నేను Guntur కి వచ్చి శాంతవర్ధన్ గారితో ప్రార్ధన చేయించు కున్నాను. ఫలితంగా సొంతయిల్లు లభ్యమయింది. Municipality లో వుద్యోగం కూడా దొరికింది. నాయిద్దరు పిల్లలను Eng.Med.Convent లో కూడా చేర్పించగలిగాను. ఇదంతా దేవుని దయ, శాంతవర్ధన్ అయ్యగారి ప్రార్ధనల ఫలితమే. అందుకే యేసుప్రభుని నమ్ముకున్నాను.

-శ్రీమతి. దుర్గ, మచిలీపట్నం

## 6.నా కుమారునికి పుత్రోదయం- నాకు,నామనుమరాలికి స్వస్థత

మేము అన్యులమైనప్పటికి శాంతవర్ధన్ గారి T.V.సందేశాలను బట్టి ఆకర్షించబడి నాగుండె నొప్పికి స్వస్థత నిమిత్తం, శాంతవర్ధన్ గారు నిర్వహించే ప్రార్ధనలకు వచ్చాము. దేవుడు అద్భుతకరంగా నాగుండెను ముట్టి ఆరోగ్యమిచ్చి, ఆయుష్షును పొడిగించాడు. అంతేగాకుండా మా మనుమరాలు విపరీతమైన మూర్చల వ్యాదితో బాధపడేది. మా మనుమరిలిని శాంతవర్ధన్ గారి వద్దకు తెచ్చి ప్రార్ధన చేయించిన తర్వాత మూర్చలు తగ్గిపోయాయి. నా కుమారునికి కుమారులు లేరు. కుమార్తె మాత్రమే వుంది. ఆయనను రప్పించి శాంతవర్ధన్ గారితో ప్రార్ధన చేయించినప్పుడు వారు యేసుప్రభువు నీకు కుమారున్నిస్తున్నాడుపో, అన్నారు. అలాగే నాకుమరునికి పుత్రుడు జన్మించాడు. శాంతవర్ధన్ గారి

ద్వారా యేసు ప్రభువె నిజమైన, సర్వశక్తిగల దేవుడని గ్రహించి ఆయనను నమ్ముకున్నాము.
–శ్రీ.సత్యనారాయణ, విజయవాడ

## 7.పరీక్షలలో ఘనవిజయం

నా Proffessional పరీక్షలలో నేను తప్పక Fail అవుతానని భావించాను. కానీ శాంతవర్ధన్ గారు ప్రార్ధించి నీవు తప్పక పాస్ అవుతావని అన్నారు. అలాగే అధిక మార్కులతో నేను పరీక్ష పాసయ్యాను.–శ్రీ. కుమార్, గుంటూరు

## 8.మరణం నుండి విడుదల

మేం అన్యులం. నా భర్త శివయ్య నాయుడు గారు ఒక రాత్రి తీవ్ర అస్వస్థతకు గురై 12;30 గం॥లకు స్పృహకోల్పోయి నిస్తేజంగా మారిపోయాడు. ఆ అర్ధరాత్రి సమయంలో దిక్కు తెలియని స్థితిలో నేను శాంతవర్ధన్ గారికి Phone చేసిన వెంటనే వారు లేచి మరణదూతను గద్దించి, ప్రార్ధించి, ప్రభువు నీభర్తను మరణంనుండి తప్పిస్తున్నాడని ప్రకటించాడు. వారు ప్రార్ధించిన తర్వాత దాదాపు 3;30గం॥ల సమయంలో ఆయనకు స్పృహ వచ్చింది. ఆయనను దేవుడు స్వస్థపరచారు. నేను బాప్తిస్మం తీసుకున్నాను. –శ్రీమతి. సమాధానమ్మ చౌదరి. రేవేంద్రపాడు

## 9.సాతాను శక్తుల నుండి నా కుమార్తె విడుదల

నా కూతురుకు సాతాను పట్టి తీవ్రంగా అస్వస్థత కలగగా బంధుమిత్రులందరూ అంత్రం వేయించండని, దర్గాకు తీసుకెళ్ళమని, కాకాని తోటకు గానీ, నాగపట్నానికి గానీ తీసుకెళ్ళ మన్నారు. అయితే నేను శాంతవర్ధన్ గారి దగ్గరకు వచ్చి నాపాపను అప్పగించి, 'మీరెంచేస్తారో నాకు తెలియదు. ఇక ఈ బిడ్డ నాబిడ్డకాదు, మీ బిడ్డ, మీకే అప్పజెప్తున్నాను'. అని కన్నీళ్ళతో చెప్పి వచ్చేశాను. ఆశ్చర్యకరంగా యేసుప్రభువు నాబిడ్డను శాంతవర్ధన్ గారి ప్రార్ధనల ద్వారా సంపూర్ణంగా సాతాను శక్తుల నుండి ఆ బిడ్డకు విడుదల దయచేశాడు. అందుకే మేము యేసు ప్రభుని నమ్ముకొని భార్యభర్తలిద్దరం అయ్యగారి దగ్గర బాప్తీస్మం పొందుకున్నాదాం. –శ్రీ.బహ్మనాయుడు, గుంటూరు

## 10.అద్భుత స్వస్థత– ఆశీర్వాదాలు

### 16కత్తి పోట్లు పోందిన వ్యక్తి బ్రతికాడు

నేనొకప్పుడు అన్యురాలిని 'అద్భుతఘడియ' T.V. కార్యక్రమాల ద్వారా ఆకర్షించబడి నేను ఎల్షద్దాయ్ చర్చికి క్రమంగా వెళ్ళడం ప్రారంభించాను. నాభర్త మరణానికి ముందు శాంతవర్ధన్ గారి ప్రార్ధన ద్వారా రక్షింబడి బాప్తిస్మం పొంది మరణించాడు. నాకు అద్భుత స్వస్థత కల్గింది. మా బావగార్కి 16 కత్తిపోట్లు తగిలి మరణావస్థలో వుండగా ప్రార్ధించి ఆయనను బ్రతికించమని శాంతవర్ధన్ గారిని ప్రాధేయపడి అడిగాను. కేవలం ఆయన ప్రార్ధనల వలన యేసయ్య ఆయనను బ్రతికించాడు. మా అత్తగారు సైతం విపరీతమైన వాంతులతో 10రోజులు ఏమీ తినలేదు. శాంతవర్ధన్ గారితో ప్రార్ధనచేయించగానే మరుసటి వుదయానికే సంపూర్ణ స్వస్థత ఆమెకు లభ్యమైంది. –శ్రీమతి.శారదా,గుంటూరు

## 11.వివాహ దీవెనలు

'అద్భుత ఘడియ' T.V. కార్యక్రమం చూసి నేను గుంటూరులోAll night Prayer కు రావడం ప్రారంభించిన తర్వాత నా చిన్న కుతురు, నాచిన్న బాబుకు కూడా వివాహలు జరిగిపోయినాయి. –శ్రీమతి. మేరమ్మ, గుడివాడ

## 12.ప్రార్ధన నూనె పోయగా బావిలో నీళ్ళపడ్డాయి

బావి నిమిత్తం ఎంతలోతుగా నీళ్ళు త్రవ్వించిన నీళ్ళు పడలేదు. కానీ శాంతవర్ధన్ గారు ప్రార్ధించి యిచ్చిన ప్రార్ధన నూనె బావిలో వేయగా బావిలో నీళ్ళు ఉబికి పొర్లి పారాయి. –శ్రీమతి.రమాదేవి,విజయవాడ

## అనాధబిడ్డలను పోషించి దైవాశీస్సులు పొందండి

**Guntur లోని Good News Messengers** వారి షెర్లీ జ్ఞాపకార్ధ అనాధశరణాలయంలోని బిడ్డలలో కనీసం వొకరికి నెలకు కనీసం రూ.600।-లు పంపడం ద్వారా వారిని పోషించండి. ఫలితంగా దేవుడు మీ బిడ్డలను విస్తారంగా దీవిస్తాడు.

## ముఖ్య గమనిక

## అద్భుతఘడియ సంవత్సరచందా

కొన్ని వేల మంది నేటి వరకూ ఈ పత్రికను ఉచితంగా పొందుతూనే వచ్చారు. సంవత్సర చందా రూ. 200/–లు తక్షణం చెల్లించమని కొంతమందికి ఉత్తరాలు కూడా వ్రాశాము. ఈ విన్నపం చదివిన వెంటనే పత్రిక సంవత్సర చందా రూ. 200/–లు M.O. పంపించమనవి. లేకుంటే యిదే మీరు అందుకునే ఆఖరి పత్రిక అవుతుంది. – ఎడిటర్

### Good News Messengers పరిచర్యలకోసం మీ విరాళాలు

మీ చెక్కులు, డ్రాఫ్టులు Good News Messengers పేరు మీద క్రింది అడ్రసుకు పంపండి.

**బిషప్ డా॥ M.S. శాంతవర్ధన్** డైరెక్టర్, గుడ్‌న్యూస్ మెసెంజర్స్,

**ఎల్షద్దాయ్‌చర్చి, 222 కన్నావారితోట 4వ లైన్, గుంటూరు – 522 004.**

## మీరు దీవించబడి, లక్షలాదిమందికి ఆశీర్వాదకారకులుగా వుండేమార్గాలు

★ రూ. 10 వేలు పంపివొక అద్భుతఘడియ T.V. కార్యక్రమాన్ని sponsor చేయండి. మీ కుటుంబం ఫోటో పంపితే అది కూడా కార్యక్రమంలో చూపడం జరుగుతుంది.

దీనివలన మీరు, మీ బిడ్డలు, మీ బిడ్డల బిడ్డలు దైవాశీస్సులు పొందడమే కాకుండా ఈ T.V. కార్యక్రమాల ద్వారా రక్షింపబడి, ఉజ్జీవింపబడే లక్షలాది మందికి మీరు ఆశీర్వాద కారకులుగా వుంటారు.

★ మన అద్భుతఘడియ young partners plan (యువతా పథకం) లో మీ బిడ్డలను చేర్చి పరిచర్య నిమిత్తం 2 వేల రూపాయలను (రెండు కంతులలో సైతం కట్టవచ్చు) పంపి మీ బిడ్డల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోండి. ఆ బిడ్డల 2 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, పుట్టినతేది, చదువు యితర వివరాలు మాకు వ్రాసి పంపండి.

★ Good News Messengers వారి House of Hope అనాధశరణాలయంలోని వొక బిడ్డను నెల, నెలా రూ. 600/- లు పంపడం ద్వారా పోషించండి.

★ అనంతపూర్ జిల్లా లేపాక్షివద్దగల కంచిక సముద్రం వద్ద నిరుపేద విధవరాలు యిచ్చిన స్థలంలో ఎల్షద్దాయ్ చర్చి భవన నిర్మాణం కై విస్తారమైన కానుకలు పంపండి. దేవుడు మీకు ఇల్లు కట్టిస్తాడు.

★ అద్భుతఘడియ T.V. క్లబ్ మెంబర్లుగా చేరి నెల నెలా రూ. 100/–లు, రూ. 200/–లు, రూ. 500/–లు, ..... యిలా దేవుడు మిమ్మును ఆశీర్వదించి ప్రేరేపించిన కొలది పంపి సేవకు సహకరించి దైవాశీస్సులు పొందండి.

## స్థానిక. జాతీయ. అంతర్జాతీయ వార్తలు

★ ఆంధ్ర రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి శ్రీ సుబ్బారావ్ గారు కేంద్ర సర్వీసులకు బదిలీ అయి వెళ్లిపోయారు.

★ కాంగ్రెస్ అధిష్టానం కూడా ఆంధ్రరాష్ట్ర P.C.C. ద్వారా ఓదార్పు యాత్ర చేపట్టనుంది.

★ ఢీల్లీలోని కామన్ వెల్త్ (Common wealth Games)నిర్వహణలో అనేక చిక్కులు ఎదురవుతున్నాయ్.

★ అయోధ్య పై అలహాబాద్ హైకోర్టు యివ్వబోయే తీర్పుపై సర్వత్రా ఉత్కంఠత, భయాందోళనలు నెలకొని వున్నాయ్.

★ అమెరికన్ ఆర్థిక వ్యవస్థ అధోగతిలోని కురుకొని పోతుండగా భారతీయ ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటోందని నిపుణులు చెబుతున్నారు.



బిషప్ డా॥ M.S.శాంతవర్ధన్ గారు

# శక్తిచేతకాదు బలము చేతకాదు

"శక్తి చేతనైనను బలముచేతనైనను కాక నా ఆత్మ చేతనే ఈ పని జరుగునని

## అనుభవ సాక్ష్యాలతో కూడిన దైవసందేశం

.................

## ( భార్య భర్తల సంబంధాలు)

"యూదులను సంపాదించుకొనుటకు యూదులకు యూదుల వలె వుంటిని.ధర్మశాస్త్రమునకు లోబడిన వారిని సంపాదించు కొనుటకు నేను ధర్మశాస్త్రమునకు లోబడిన వాడనుకాక పోయినను ధర్మశాస్త్రమునకు లోబడిన వానివలె వుంటిని. ----అయినను ధర్మశాస్త్రము లేని వారిని సంపాదించు కొనుటకు ధర్మశాస్త్రము లేని వారికి ధర్మశాస్త్రము లేని వాని వలె వుంటిని. బలహీనులను సంపాదించుకొనుటకు బలహీనులకు బలహీనుడనైతిని. ఏ విధము చేతనైనను కొందరిని రక్షింపవలెనని అందరికి అన్ని విధముల వాడనైయ్యున్నాను".(1 కొరింధి 9:21-22).

అరబ్ దేశాలను గూర్చి నేను రకరకాలుగా వినే వాన్ని. అక్కడ క్రైస్తవులకు వాక్యం ప్రకటించడానికి స్వేచ్ఛ వుండదని, అనేకకట్టుబాట్లు వుంటాయని, అనేకమంది మన దేశీయులు యజమానుల దౌష్ట్యానికి అక్కడ బలియై జైలు పాలు కూడా అవుతున్నారని విన్నాను.దేవుని చిత్తాను సారమైన సమయంలో దేవుడు నన్నక్కడికి తీసికెళ్తాడులే అని ప్రార్థించి ప్రభుని సమయం కొరకు ఎదురుచూడ్డం ప్రారంభించాను.

అయితే అరబ్బు దేశాలలో వొక దేశం నుండీ వొక భారతీయ కార్మికుడు చేసిన ఫోన్ కాల్ నన్ను ఆ దేశాలు త్వరగా దర్శించాలనే కోరికను నాలోకలుగ జేసింది. ఆ దేశంలోని ఫ్యాక్టరీలో పనిచేసే ఆ కార్మిక సహోదరుడు దాదాపు ఏడుస్తూ నాకు ఫోన్ చేశాడు. 'అయ్యా! ఈ దేశంలో నేనెంతగానో కష్టపడ్తూ రెక్కలు ముక్కలు చేసుకొని సంపాదించి ఇండియాలోని నా భార్య బిడ్డలకు నెల నెలా సహాయం పంపుతూన్నా నా భార్య నన్ను ద్వేషిస్తోంది. ఇక్కడికి వచ్చినాతో కలసి జీవించడానికి ఎంత మాత్రం ఇష్టపడటంలేదు. నా ప్రాణం విసిగి నేనీ రోజు సముద్రంలోనికి దూకి చనిపోవాలని నిశ్చయించుకొన్నాను. కానీ మొదటి షిఫ్టు నుండి వచ్చిన కార్మికులు మీరు పంపిన పత్రిక (అపట్లో మన పత్రిక పేరు ఆరాధన) నాకు తెచ్చి యిచ్చారు. ఆ పుస్తకం చదువుతుండగా నాలోనిరీక్షణ పెల్లుబికింది. ఆత్మహత్యా ప్రయత్నాన్ని విరమించుకొని సముద్రం వొద్దునున్న టెలిఫోన్ బూత్ నుండీ మీతో మాట్లాడ్తున్నాను. మీరు పంపిన పత్రికలోని మీ దైవ సందేశం చదివిం తర్వాత ఇప్పుడు నాకు చావాలని లేదు. దేవుని కోసం బ్రతకాలని వుంది" అని మాట్లాడాడు.

నేనెంతగానో అతన్ని ఫోన్‌లోనే ఓదార్చి, ప్రార్థించి తాను india కు వచ్చినప్పుడు అతని కుటుంబాన్ని దర్శిస్తానని, అంత వరకూ అతని భార్య మార్పు కొరకు ప్రార్థిస్తుంటానని సముదాయించి చెప్పాను.

సెలవుల్లో అతడు ఇండియాకు రావడం, అతని పట్టణంలోని వొక auditoriam లో అతడు నా సభలు ఏర్పాటు చేయడం, నేను ఆ సభల్లో పాల్గొని దైవ సందేశాలు యివ్వడం చకచకా జరిగిపోయాయ్.

ఆ సమయాన ప్రత్యేకంగా నేనతని భార్య బిడ్డలతో మాట్లాడ్డం జరిగింది. తన భర్త మంచి వాడైనా, అతిగా భక్తి మార్గంలో వుండాలని నిర్దేశిస్తాడని తన భక్తి సూత్రాలన్నీ బలవంతంగా తమ మీద రుద్దడానికి ప్రయత్నిస్తాడని, సినిమాలు చూడకూడదు, సినిమా పాటలు పాడకూడదు---- యిలా అనేక నిబంధనలు విధించి జీవితంలోసుఖ సంతోషాలకు బొత్తిగా తావు లేకుండా చేస్తుంటాడని అందుకే అతడు దూరంగా వుంటేనే తమకు సుఖ శాంతులుంటాయని వారు తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఏదేమైనా ఆమె కూడా తన భర్తవున్న దేశానికి వెళ్లి అక్కడ అతనికి చేదోడుగా వుంటే బాగుంటుందని ఆమెను వొప్పించాను పిల్లల విషయం కొంతకాలం యిక్కడేవున్న ఆమె తలిదండ్రులకు అప్పగిస్తే మంచిదని చెప్పాను.

తర్వాత ఆశ్చర్యకరం గానేను కువైట్ దేశం వెళ్లడానికి దేవుడు నాకు సహాయం చేశాడు. అక్కడ నుండి నేను 6 అరబ్ దేశాలను దర్శించడానికి కూడా కృపననుగ్రహించాడు. అపొస్తలుడు లివింగ్‌స్టన్ గారు అక్కడ పెద్ద తెలుగు క్రైస్తవ సంఘాన్ని ఏర్పరచి బలమైన సేవ జరిగిస్తూ ముందు నన్నాహ్వానించారు. వారి ఆహ్వానం అందుకొని కూడా నేను వారికి 2 నెలలు నా పాస్‌పోర్ట్ వివరాలుపంపలేదు. ప్రార్ధనలో పెట్టి చివరకు నా పాస్‌పోర్ట్ వివరాలు పంపించాను. దేవుడు అక్కడ మంచి పరిచర్య జరిగించడానికి వివిధ సంఘాలలో, గృహాలలో అనుకూల పరిస్థితులేర్పరచాడు.

అలా వొకటి రెండు సార్లు గల్ఫ్ దేశాలు సందర్శించడం జరిగింది. నేను చేస్తున్న సువార్త పరిచర్యను బట్టి వొకసారి ఖటార్ దేశంలోబంధించబడి జైలు పాలయ్యాను.ఆశ్చర్యకరంగా దేవుడు సింహము నోటి నుండి నన్ను తప్పించాడు. మత సంబంధమైన షరియా చట్టం క్రింద నేను బంధించబడ్డాను. కాబట్టి జైల్లో నా దుబాసి వొకడు (అతడు హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి) వచ్చి నేను కనీసం పదేండ్లైనా జైలు జీవితం గడపాల్సి వుంటుందని చెప్పాడు.

నా పాస్‌పోర్ట్ లాగేసుకొని దాదాపు 21 రోజులు గృహ నిర్బంధం అన్నట్లుగా నన్నక్కడే వుంచేశారు. కడప జిల్లా జమ్మలమడుగుకు చెందిన కీ॥శే॥ మంచాల ఫ్రెడరిక్ గారు నా నిర్బంధం నుండీ నన్ను తప్పించడానికి విశేషమైన కృషి చేశారు. వారు,వారి సతీమణి ఆదేశ రాజు గారి కుటుంబానికి తమసేవలందిస్తూ ఎంతో సన్నిహితులుగా వుండే వారు. వారి మేలు మరువ లేనిది. ఆ కాలంలోగల్ఫ్ దేశాలలోపర్యటన బిక్కు, బిక్కుమంటూనే గడిచిపోయింది. అబుదాబీలో నేనొక లాడ్జిలో వున్నప్పుడు వొకరు దుబాసీతో సహా వచ్చి నన్నెక్కడికో రమ్మని పిలిచారు. స్థానిక సహోదరులకు ఫోన్ చేయాలన్నా చేయనీయలేదు.వొక పెద్ద కార్‌లో నన్నెక్కడికోతీసికెళ్లారు. బయటికి మామూలు మట్టి ఇల్లులా కనిపించినా లోపల అది రాజ సౌధంలా వుంది. అది వొక పెద్ద అధికారి ఇల్లని గ్రహించాను. అతని భార్య మహా సౌందర్యవతి. కానీ జబ్బు పడక మీద వుంది. నన్నామె కోసం ప్రార్ధన చేయించడానికి రహస్యంగా తీసి కెళ్లారని గ్రహించాను. అలా తీసికెళ్లిన ఆ అరబ్ పెద్ద మనిషి నిఘా విభాగంలో పనిచేస్తున్నట్లు తర్వాత తెలిసింది. నా మీద నిఘావుంది. కాబట్టే నేను జాగర్తగా వుండాలని ఆయన నన్ను కోరాడు. అల్లా అనుగ్రహం కలిగి నేను స్వస్థతలు జరిగిస్తున్నట్లూ తాను తెలుసుకున్నట్లు చెప్పి నాకు కొంత ధన సహాయాన్ని కూడా చేశాడు.నాకు ముచ్చెమటలు పోశాయ్. అతని భార్య తలమీద చేయివుంచి ప్రార్ధించడానికి కూడా సంకోచించాను. అయితే ఆయన ఆలివ్ ఆయిల్ తెచ్చి ఆమె నుదిటిపై సిలువ గుర్తువేసి ప్రార్ధించమన్నప్పుడు నేనాశ్చర్య చకితున్నైపోయాను. కేవలం రెండు, మూడునిమిషాల్లో, వొకటి రెండు మాటలలో యేసే నిజంగా పాపాలు క్షమించి, స్వస్థపరచే దేవుడని చెప్పి బయటపడ్డాను. నేనామె సున్నితమైన పట్టుకుచ్చు లాంటి మృదవైన చేయి విడిచి పెట్టగానే ఆమెలోనికి దైవిక స్వస్థత ప్రభావం ప్రవహించి దిగ్గున లేచి కూర్చుంది. హల్లెలూయ! దయచేసి ఈ విషయం ఎవరితో చెప్పొద్దని ఆ C.I.D అధికారి సవినయంగా నన్ను కోరాడు. నేను సమ్మతించాను.

తర్వాత ఖటార్ పట్టణంలో బంధించబడినప్పుడు జైల్లో కొంత మంది C.I.D లు నన్ను విచారించారు. తెలుగు బైబిల్ చివర పౌలు ప్రదేశించిన స్థలాల మ్యాపులు చూసి, నీవీ స్థలాలన్నిటిలో మతాంతీకరణ చేయడానికి నచ్చిన అమెరికా ఏజెంటువా అని ప్రశ్నించారు. కానీ అరబ్ భాషలో కూడా బైబిల్ వుంటుంది.అది తెప్పించి చూడండి. అవి ఎప్పుడో పౌలు భక్తుడు పర్యటించిన స్థలాలని చెప్పినా వారు వినిపించుకోలేదు. ఆ గ్రంథం అంతా తమ భాషలోనికి తర్జుమా చేయబడి,తమ మతానికి విరుద్ధమైంది ఏది లేదని తేలిన తర్వాతే నీకు విడుదల అని బెదిరించారు. వారికన్నీ తెలిసినప్పటికీ ఉద్దేశ పూర్వకంగానే వారు నన్ను బెదిరిస్తున్నారని, నిందలు మోపుతున్నారని గ్రహించాను. Cell లోని ఖైదీలందరికీ వొక పెద్దకంచంలో సామూహికంగా అన్నం కూరా వడ్డించి తెచ్చి పెట్టేవారు. తోటి ఖైదీలు యింకా వారి మతాచారం ప్రకారం కాళ్లు చేతులు కడుక్కుంటూ వుండగనే నేను గబగబావెళ్లి రెండు ముద్దలు నోట్లో పెట్టుకొని ముగించేవాన్ని. 'అయ్యా! ఎందుకు నీకంత తొందర. చాలాకాలం మాతో కలసి జీవించాలి సుమా!' అని వారు నన్ను ఆటపట్టించేవారు.

స్వంత కుటుంబానికి, సంఘానికి దూరంగా అక్కడెక్కడో ఖైదులో అంతకాలం గడపాలనే భావనే నన్ను బాధ పెట్టేది. కానీ ప్రభువు నిమిత్తం పరిచర్య కోసం జైలు పాలైనందుకు వొక ప్రక్క నేనెంతగానో సంతోషించేవాన్ని.

అసలు నాకు వీసాయిచ్చిందెవరని వారు ఆరాతీశారు. ఆ దేశం రాజు గారి అల్లుడు, Law minister అయిన వ్యక్తే నా వీసా పేపర్ల మీద స్వయంగా సంతకం చేశాడు. ఆయనకు వైద్య సేవలందిస్తున్న కీ॥శే॥ఫ్రెడరిక్ గారి అభ్యర్థన మీద అలా ఆయన సంతకం చేశాడు. ఏదో ప్రైవేట్ కంపెనీ నాకు వీసా యివ్వలేదు. అందుకే Internal Minister కేసును కోర్టుకు సమర్పించాలని ఎంత ప్రయత్నించినా law విభాగం అనుమతించలేదు. ఎందుకంటే నా కేసు నడవాలంటే వీసాయిచ్చిన ఆ దేశ న్యాయశాఖ మంత్రి (రాజు గారి అల్లుడు) కూడా అందులో యిరుక్కునే ప్రమాదం వుంది. ఏదేమైతేనేం 21 రోజుల తర్వాత, విధించిన గృహ నిర్భంధం నుండి నన్ను నేరుగా Air Port కు తెచ్చి విమానమెక్కించి నా passport airport లోనే యిచ్చి 'బాబూ! పోయిరా!ఇక్కడికి మళ్లీ వచ్చి పెద్ద పెద్ద వారిని చిక్కులకు గురి చేయవద్దు' అని ప్రభుత్వ అధికారి వేడుకున్నాడు. ఈ భయంకర సంఘటనలన్నిటిలో నాకెంత మాత్రం భయం వేయలేదు కానీ ఎంతో విసుగనిపించింది వారి slow process of legal justice చూసి. నన్ను జైలుకు పంపడానికి వారికి బలమైన కారణాలేవి దొరకలేదు. నేను క్రీస్తును గూర్చి ప్రకటిస్తున్నానన్న మిష తప్ప. ఆ కాలంలో అంత భయంకరమైన నిర్భంధాలుండేవి. ఇప్పుడుచాల వరకు నిర్భంధాలు సడలిపోయి ఎంతో కొంత మత స్వేచ్ఛ అక్కడ అనుగ్రహింపబడిందని వింటున్నాను. దేవుని చిత్తమైతే నేనిప్పుడు తిరిగీ gulf దేశాలు దర్శించాలని ఆశిస్తున్నాను.

Dubai లో ఇంజనీర్ Samuel గారు వాని సతీమణి,వారి చెల్లెండ్లు, పిల్లలు చూపిన ప్రేమను, చేసిన పరిచర్యను ఎన్నటికీ మరచి పోలేను. ఆయన కూడా ఆర్థికంగా అక్కడ అనేక అగచాట్లకు గురైనా దైవజనులను పిలిపించి, పరిచర్య జరిగించి సత్కరించే విషయంలో ఎల్లప్పుడూ ముందుండే వారు.

అన్నట్లూ మరచిపోయాను అంతకు ముందు ట్రిప్పులో ఆత్మహత్య నుండీ తప్పించబడిన ఆ కార్మికుని దేశాన్ని దర్శించి ఆయన భార్య ఆయనతో పాటు ఆ దేశానికి వచ్చి భర్తకు వంటలు వండి పెడ్తూ ఆయనకు చేదోడు వాదోడుగా వుండడంచూసి ఎంతో సంతోషించాను. అయినా వారిద్దరి మధ్య యింకా కొంత అసమ్మతి వున్నట్లు నేను గమనించాను.

ఆ రాత్రి ఆమె భర్త నైట్ షిఫ్టకు వెళ్ళిం తర్వాత నేనేదో tune నామదిలో మెదుల్తుండగా వొక కొత్త పాట వ్రాయడానికి ప్రయత్నిస్తున్నాను. ఆమె వచ్చి నా ముందు కూర్చుంది. మధ్య సంభాషణ ఈరీతిగా నడిచింది.

“పాస్టర్ గారు! మీరు పాటలు వ్రాస్తారా?”

‘అవును!”

‘పాటలు కూడా చక్కగా పాడ్తున్నారు’

‘అవునా!? అయినా నేనేమంత పెద్ద గాయకున్ని కాదే!’

“ఏంటో మీరు పాడ్తుంటే వినాలనిపిస్తుంది. మీరు సినిమాలు చూడరా? సినిమాలు చూస్తే తప్పా?”

“తప్పో,వొప్పో! ఒకప్పుడు సినిమాలు చూసేవాన్ని, ఇప్పుడైతే చూడటానికి సమయంలేదు, మనసువుండదు‘మీరెప్పుడూ సినిమా పాటలు పాడలేదా? భక్తివి కాకుండా యితర పాటలు వ్రాయలేదా?’

“యూనివర్సిటీలో M.A చేసెటప్పుడు యితర ప్రేమ గీతాలు కూడా వ్రాసేవాన్ని. బాబు దేవ ప్రసాద్ అనే వ్యక్తి నేను వ్రాసే పాటలకు సంగీతబాణీలు కట్టేవాడు. ఇప్పుడు S.V. యూనివర్సిటీలో తమిళ్ విభాగ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న దేవ సంగీతం అనే వ్యక్తి ఆ పాటలు పాడే వాడు. నేనక్కడ S.V. యూనివర్సిటీలో M.A చదువుతున్నప్పుడు రెండు సంవత్సరాలు నేను వ్రాసిన పాటలే 2 సార్లు జాతీయ స్థాయిలో (Inter university songs comption ) అవార్డులు సాధించాయ్” అని వివరించాను

“కానీ కొన్ని సినిమా పాటలు చాలా చాలా బాగుంటాయ్!”అని అందామె. “అవును! ఎందుకంటే ఈలోక సంగీతానికి ఆద్యుడు వొకప్పుడు ప్రధాన దూతగా, choir leader గా పరలోకంలో వుండేవాడు’’ అనిఅందామనుకున్నాను.కానీ అనలేదు.మౌనంగా తలపంకికంచాను. ఎందుకంటే వాదోప వాదాల్లో ఎదుటి వారిని ఓడించి విజయాన్ని సంపాదించ వచ్చును మనం. నీవు సినిమాలు చూస్తున్నావ్, పాపం చేస్తున్నావ్. పాపివి, త్రాగుడు మానెయ్”అని మనం ఎదుటి వారిని ఎంతగానో ఖండించవచ్చును. వారు కూడా తమ పాపాలు వదలి పెట్టాలనే ఆశిస్తుండవచ్చును.

కానీ దేవుని శక్తి లేకుండా ఎవ్వరు కూడా పాపాన్ని జయించలేరు. చేయాలనుకున్న మంచిని చేయలేక చేయకూడదనుకున్న వాటినేపాప నియమానికి దాసునై చేస్తున్నానని వాపోయాడు పౌలు భక్తుడు, (రోమ 7:15-24). అయితే ఆత్మ యొక్క నియమము నన్ను పాప, మరణ నియమముల నుండి తప్పించిందని చివరికి విజయకేక వేశాడు పౌలు భక్తుడు (రోమ 8:1-2).

“ఇటీవల వొక మంచి సినిమా వచ్చింది. దాని పేరు ‘సాజన్’ అందులోని పాటలు మీరు తప్పక వినాలి” అని నేను సమాధానం చెప్పేలోగానే తన friend కు phone చేసిందామె. నిమిషాల్లోనే ఆ friend నైటీలోనే కార్‌లోవచ్చి ఆ పాటల కేసెట్ యిచ్చి వెళ్ళిపోయింది. ఆమె కేసెట్ ఆన్ చేసింది.

నాకు మంచి కాఫీ కావాలంటే జగ్ నిండా వేడి వేడి చక్కని, చిక్కని స్ట్రాంగ్ కాఫీ మంచి వెన్న, కోక బిస్కెట్లతో సహానాకు తెచ్చి యిచ్చింది. పెన్, paper కూడా తెచ్చి పెట్టమన్నాను.

“బహుత్ ప్యార్ కర్తే హై తుంకో సనం” అనే పాట వినబడ్తుండగా నేను కలాన్ని రాగితం మీద కదిలించడం ప్రారంభించాను. పాట అయిపోయింది. ఆ రాగంలో వొక చక్కని క్రైస్తవ పాట నేను వ్రాసి ముగించడం కూడా అయిపోయింది.

# బైబిల్ టీచర్

## పరమ గీతోపదేశం



కూర్పు : డా॥ ఎమ్మెస్ ఎస్వీ

**'నీ ప్రేమ ద్రాక్షారసముకన్నా మధురం'(పరమ1;2)**

**1.**ప్రభుని ప్రేమ ద్రాక్షరసం కన్నా మధురమైంది. ఇద్దరూ వొకరి ప్రేమను గూర్చివొకరు అలాగే భావిస్తున్నారు (పరమ1;2), (పరమ4;10)

ఎ) ద్రాక్షారసం మధురమైంది. అమూల్యమైంది. ఆకర్షిస్తుంది. ప్రభుని ప్రేమ కూడా అంతే, రుచి చూసినప్పుడే దాని విలువ తెలుస్తుంది(కీర్తన34;8). యేసు ప్రభుని ముందు హృదయంలో చేర్చుకున్నప్పుడే ఆయన ప్రేమను మనం అనుభవ పూర్వకంగా గ్రహించి ఆస్వాదించగలం(కీర్తన34;8)

బి) ద్రాక్షారసం కేవలం తాత్కాలికంగా మాత్రమే భాధలను మరిపిస్తుంది (సామెతలు31;6-7). ప్రభుని ప్రేమ మన వ్యధలను శాశ్వితంగా మరిపించడమే గాక వాటినుండి మనల్ని తప్పిస్తుంది(యోషయ39;17) (2రాజులు20;1-7).

సి) ద్రాక్షారసం గాయాలను మాన్పుతుంది.- ప్రభుని ప్రేమ మన హృదయ గాయాలను మాన్పుతుంది. (లూకా10;34)

డి) అది మనోల్లాసాన్ని కలుగజేస్తుంది. ప్రభుని ప్రేమ మనలను ఆనంద పరువశులుగా చేస్తుంది. వారి ధాన్య ద్రాక్షారసములు విస్తరించిన నాటి సంతోషము కంటె ప్రభుని ప్రేమ మన హృదయంలో అధిక సంతోషాన్ని కలుగజేస్తుంది.(కీర్తన4;7)

యి) ద్రాక్షారసం ఔషధంగా కూడా పని,ఏస్తుంది. ప్రభుని గాయాలనుండి స్రవించిన రక్తం(1తిమోతి 5;23). ఆయన పొందిన గాయాలు మనల్ని స్వస్థపరుస్తాయ్.(యెషయా53;5),(1పేతురు2;24)

ప్రేమతో కనికరంతో ప్రభువు అన్ని రకాల రోగులను అనేక మందిని స్వస్థపరచాడు. ఆయన ఘననామంలో నేటికి స్వస్థతలు జరుగుతున్నాయ్.

యఫ్) ధాక్షారసం విందులో ప్రముఖ పాత్ర వహిస్తుంది.హోదాను తెలియజేస్తుంది. ప్రభుని ప్రేమకు పాత్రులైన వారే పరలోక విందులో పాల్గొంటారు.

జి) క్రొత్త ద్రాక్షారసం చేత అభివృద్ధి కలుగుతుంది.(జెకార్య9;17) (అపొ.2;13). మన ఆత్మ వర్ధిల్లే కొలది మనం సమస్త విషయాలలో సౌఖ్యంగా వుండాలని ప్రభువు కోరుతున్నాడు (3యోహాను2) (సామెతలు3;7-10) .

**మీ ఇంటిల్లిపాదిని సంవత్సరమంతా ఉజ్జీవింపచేసే 'అద్భుతఘడియ' మాసపత్రికకు**
నేడే సంవత్సరచందా రూ. 200/-లు క్రింది అడ్రస్‌కు పంపమనవి
ఎడిటర్ **'అద్భుతఘడియ' మాసపత్రిక, C/o.** ఎల్షద్దాయ్‌చర్చి, కన్నావారితోట 4వ లైన్, గుంటూరు-522 004.

## T.V. యాంకర్స్ కావలెను

సుమధుర క్రైస్తవ గీతాలను అభినయించటానికి చక్కని ముఖవర్చస్సు గీతభావాన్ని వ్యక్తీకరించగలిగే సామర్థ్యమున్న అమ్మాయిలు నేడే క్రింది అడ్రసుకు మీ Photoలు లేక మీరు అభినయించిన యితర క్లిప్పింగులు, వివరాలు పంపండి.

Good News Messengers, C/o. El-Shaddai Church,
Kannavarithota 4th Line, Guntur - 522004.

## అనాధబిడ్డలను పోషించి దైవాశీస్సులు పొందండి

Guntur లోని Good News Messengers వారి షెర్లీ జ్ఞాపకార్థ అనాధశరణాలయంలోని బిడ్డలలో కనీసం వొకరిని నెలకు కనీసం రూ. 600/-లు పంపడం ద్వారా వారిని పోషించండి. ఫలితంగా దేవుడు మీ బిడ్డలను విస్తారంగా దీవిస్తాడు.

**బిషప్ డా॥ M.S. శాంతవర్ధన్ డైరెక్టర్, గుడ్‌న్యూస్ మెసెంజర్స్,**
**ఎల్షద్దాయ్‌చర్చి, 222 కన్నావారితోట 4వ లైన్, గుంటూరు - 522 004. ఆంధ్రప్రదేశ్. ఇండియా.**
**గమనిక : మీ M.O. లు కూడా పై అడ్రసుకు పంపవచ్చును.**

## అద్భుతఘడియ T.V. క్లబ్‌లో చేరండి, చేర్పించండి

అద్భుతఘడియ T.V. క్లబ్‌లో నేడే చేరి నెల, నెలా రూ. 100/-లు లేక రూ. 200/-లు లేక రూ. 500/-, రూ. 1000/-, యిలా ప్రభువు ప్రేరేపించి మీకు సామర్థ్యమిచ్చిన కొలది క్రమంగా పంపి మన T.V. కార్యక్రమాల ద్వారా లక్షలాది మంది మీరు ఆశీర్వాద పాత్రులుగా దేవుని చేతులలో వాడబడి విస్తారమైన దైవాసీస్సులు, వివిధ దీవెనలు పరలోకంలో, ఇహలోకంలో, మీకోసం మీ కుటుంబ సభ్యులందరికోసం సంపాదించుకొన మనవి.

మీరు M.O. లు పంపాల్సిన మా చిరునామా

**బిషప్ డా॥ M.S. శాంతవర్ధన్** డైరెక్టర్, గుడ్‌న్యూస్ మెసెంజర్స్, కన్నావారితోట 4వ లైన్, గుంటూరు - 522 004.

## అద్భుతఘడియ T.V. కార్యక్రమాన్ని SPONSOR చేయండి

అద్భుతఘడియ వొక T.V. Episode నిమిత్తం 10 వేల రూపాయలు పంపి లక్షలాదిమంది రక్షణకు, ఉజ్జీవానికి, దీవెనలకు మీరు కారకులు కావడమే కాకుండా మీకోసం, మీ బిడ్డలు, మీబిడ్డల బిడ్డల నిమిత్తం సైతం మెండైన దైవాశీస్సులు సమకూర్చుకొన మనవి. Sponsor చేస్తున్న వారి ఫోటో కూడా పంపండి.

మీ చెక్కులను, డ్రాఫ్టులను Good News Messengers పేరున పై అడ్రస్‌కు పంపండి.

## ముఖ్య గమనిక

Online ద్వారా పరిచర్యకు కానుకలు పంపేవారు వొక పోస్ట్‌కార్డు మీద మీ పూర్తి అడ్రస్ (పిన్‌కోడ్‌తోసహా) మరియు ఫోన్ నంబర్‌తో సహా మీ కానుకను బ్యాంక్‌లో డిపాజిట్ చేసిన తేది, amountతో సహా ఆ కానుకను దేనినిమిత్తం (T.V. ప్రోగ్రాంకా లేక అనాధ బిడ్డల పోషణకా యితర అంశాల కొరకా) పంపుతున్నారో దయచేసి వివరంగా వ్రాయండి.